జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 26 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## బాలనగర్ పారిశ్రామిక వాడలోని లఎం టి ఏ ఆర్ కంపెనీలో శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం



వివరాలు 8లో..



# పార్టీలకతీతంగా .... నియోజకవర్గం అభివృద్ధి

**ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం**

**అందరి సహకారంతోనే అభివృద్ధి చేస్తున్నాం**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**నార్సింగి మున్సిపాలిటీలో 9.55 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) పార్టీలకతీతంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో 9.55 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శనివారం నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించడం వల్లే నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లడం జరిగిందన్నారు. నార్సింగ్

వివరాలు 7లో..

## ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పేరుతో నకిలీ డాక్టర్ ఆగడాలు పేదల ప్రాణాలతో చెలగాటం




4లో..

## సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మహేశ్వరం పద్మశాలి నాయకులు పెద్దమ్మ పెంటయ్య కౌకుంట్ల శ్రీనివాస్

మహేశ్వరం, అక్టోబర్ 25,(ప్రజా జ్యోతి) మహేశ్వరం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, నవీన్ పద్మశాలి ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మహేశ్వరం గ్రామ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



3లో..

## శ్యామలాదేవి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా.కార్యక్రమం లో శ్యామలాదేవి 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడుతూ సాయిబాబా ఆమెను ఘనంగా సన్మానించారు.అనంతరంఉపాధ్యాయులందరూ సాయిబాబా గని సన్మానించి ఆయనకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సరిత గారు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి,మండల విద్యాధికారి వెంకటయ్య ,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమంతు,ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి,రాంభూపాల్ రెడ్డి మాణిక్యం,జె.శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ,సయ్యద్, టి యు పి ఎస్ అధ్యక్షులు రామచందర్ ప్రధాన కార్యదర్శి మన్యంకొండ,శివ శంకర చారి,ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మండలంలోని క్రియాశీల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది - బాల్ నింగిని జంగయ్య



**బాలాపూర్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఇందిరమ్మ కమిటీ చైర్మన్ బాల్ లింగనిజంగయ్య అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రెండు విడత ఇందిరమ్మ పథకంలో బాలాపూర్ కు చెందిన పెద్దింటి కవితకు మంజూరైనా ఇంటి నిర్మాణానికి ఆయన శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే నెరవేరింది తప్ప గత ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదన్నారు. ప్రజల ఆర్థిక బలోపితమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంమన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్యారగారి శ్రీధర్ ,నిరుడు శ్రీరాములు,15 వ డివిజన్ ఆఫీసర్ రమేష్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది

**- ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య**



**బాలాపూర్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** బిజెపి పాలనతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ లింగని జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కిచెన్ గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు చోరీ వ్యతిరేక కార్యక్రమానికి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి కరోనా వైరస్ కంటే ప్రమాదకరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్నారు. ఓటర్ జాబితా లో ఉన్న ఓట్లను తొలగించి పలు రాష్ట్రాల నుంచి జనాలని తీసుకొచ్చి ఎన్నికలు నిర్వహించే రాష్ట్రాలలో దొంగ ఓట్లను చేర్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం మొత్తం బిజెపి కనుసన్నల్లో పనిచేస్తోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భావనతో నాలుగు నెలల్లోనే ఒక కోటి నకిలీ ఓట్ల జాబితా సిద్ధం చేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందన్నారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నకిలీ ఓటింగ్ జరిగిందని లేకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే వారన్నారు. రాహుల్ గాంధీ తలపెట్టిన ఓటు చోరీ పోరాటానికి ప్రజలందరూ మద్దతుగా ఓటుచోరీ వ్యతిరేక సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ చైర్మన్ క్యారగారి శ్రీధర్, సీనియర్ నాయకులు నిరుడు శ్రీరాములు, కప్పటి ఆంజనేయులు, ఎర్ర సురేందర్ ,బోర్ర రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయానికి మిరియాల రాఘవరావు పిలుపు




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో యూసుఫ్‌గూడా మరియు ఎర్రగడ్డ వెజిటబుల్ మార్కెట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి వివేక్ వద్ధతా, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిరియాల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన మిరియాల రాఘవరావు, స్థానిక కాలనీవాసులు,వెజిటబుల్ మార్కెట్ వ్యాపారవేత్తలు,ప్రజలను ఉద్దేశిస్తూ,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి విశేష మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు .ఆయన మాట్లాడుతూ, “నవీన్ యాదవ్ యువ నాయకుడు ప్రజలతో మమేకమై పనిచేస్తూ,జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఐకమత్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని మరొకసారి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలి” అని పేర్కొన్నారు.మంత్రులు పొన్నం ప్రభాకర్ మరియు వివేక్ గార్లు కూడా సభలో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలను వివరిస్తూ, నవీన్ యాదవ్ గారిని గెలిపించడం ద్వారా ప్రజల భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో గాలి అనిల్, విష్ణుమూర్తి, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కృష్ణ, యాదయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానం ఉన్న ప్రజలు భారీగా పాల్గొన్నారు. ప్రాంత ప్రజలు ఉత్సాహంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపు శుభసూచక వాతావరణాన్ని సృష్టించారు అని అన్నారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయం లో
# సామూహిక సుదర్శన నర్సింహా హోమం

**-సామూహిక సుదర్శన నర్సింహా హోమం కోసం ఏర్పాటు చేసిన హోమ గుండాలు .**
**- కార్తీక మాసం సందర్బంగా ప్రత్యేక అలంకరణ తో వెంకటేశ్వర స్వామి .**



**కంటోన్మెంట్, అక్టోబర్,25 (ప్రజా జ్యోతి ):**సామూహిక సుదర్శన నరసింహా హోమం అనేది విష్ణువు యొక్క సుదర్శన చక్రం మరియు నరసింహా దేవుని ఆశీర్వాదాలను పొందడానికి నిర్వహించే ఒక పవిత్రమైన యాగం. ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు, రక్షణ లభిస్తాయి, దుష్ట శక్తులను తొలగించి కోరికలు నెరవేరుతాయని నమ్మకం. ఇది శత్రువులపై విజయం సాధించడానికి, దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. ఈ క్రమం లో ఆదివారం ఉదయం బోయినపల్లి న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో ప్రధాన అర్చకుడు పవన్ స్వామి అద్వర్యం లో పెద్ద ఎత్తున సామూహిక సుదర్శన నర్సింహా హోమం జరుగనున్నది . ఇందుకోసం ఆలయ ప్రాంగణం లో పది హోమ గుండాలను ఏర్పాటు చేసారు , ఈ సామూహిక సుదర్శన నర్సింహా హోమం లో సుమారు వంద జంటలకు పైగా ఫల్గుణి పూజలు నిర్వహించనున్నారు , ఉదయం ఎనిమిది గంటల నుండి వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ హోమం చేపట్టనున్నారు . ముందుగా స్వామివారిని ఉత్తర ద్వారం ఎదురుగాఆలయ వీధిలో భక్తులు సందర్శించేలా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. అగ్ని ప్రతిష్ట చేసి మూల మంత్ర హోమం, సుదర్శన శతకం, మాల మంత్ర ప్రత్యేక పూజలు ,హోమం ప్రారంభం అవుతాయని హోమం నిర్వహించి పూర్ణాహుతి, ఆశీర్వచనంతో సుదర్శన హోమం పరిపూర్ణమౌతుంది ఆలయ అర్చకుడు వెల్లడించారు , ఈ హోమం లో పాల్గొనాలి అనుకునే భక్తులు ఆలయం లో మూడువేల రూపాయలను చెల్లించి రసీదు పొందగలరని సంప్రదాయ వస్త్రాలతో ఉదయం ఆలయానికి చేరుకోవాలని ఆయన తెలిపారు . ప్రతి సంవత్సరం కార్తీక మాసం లో ఇక్కడా ఈ సామూహిక సుదర్శన నర్సింహా హోమం నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకుడు పవన స్వామి తెలిపారు ఈ నేపధ్యం లో ఆలయం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనము ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు , హోమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు . ఆదివారం తెల్లావురిజామున అభిషేకం , దీపారాధన , అలంకరణ , మహా హారతులు అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు . హోమం అనేది హిందూ సంప్రదాయంలో ఒక పవిత్రమైన అగ్ని ఆచారం,కార్తీక మాసం లో సుదర్శన నర్సింహా హోమం లో చేసే భక్తుల కోరికలు తీరుతాయి ఐశ్వర్యం, శ్రేయస్సు, కోరికలు నెరవేరడం, దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం,శత్రువుల పైన విజయం సాధిస్తారు , వారి కుటుంభం సంతోషంగా ఉంటుంది మనసు ప్రశాంతగా ఉంటుంది . అని ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి తెలిపారు మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది,హిందూ ఆచారాల రంగంలో, సుదర్శన హోమం ఒక శక్తివంతమైన మరియు గౌరవనీయమైన ఆచారంగా నిలుస్తుంది.ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వెలుగులోకి తెస్తుంది అని ఆలయ అర్చకుడు దీపక్ స్వామి . అన్నారు .

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్న అక్రమ నిర్మాణదారుడునీ పట్టించుకోని జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని బిక్షపతి నగర్ లో హై టెన్షన్ వైర్ల కింద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు.ఇది ప్రభుత్వ భూమి అని తెలుస్తుంది ఇంత భారీ ఎత్తున ప్రజల ప్రాణాలతో చెల గాటం ఆడుతున్న అక్రమ నిర్మాణదారుడు కనీసం అటువైపు తొంగి చూడని అధికారులు హై టెన్షన్ వైర్ల కింద బారి ఎత్తున నిర్మాణం చేపడుతున్నారు ఇట్టి నిర్మాణానికి పనికొరకు అమాయక కూలీలు తెలియక వస్తున్నారు ఇట్టి హై టెన్షన్ వైర్లకు చాలా ఎలక్ట్రికల్ పవర్ ఉంటుంది దాదాపు 7 8 మీటర్ల దూరం నుండి వాటి ప్రభావం చూపుతుంటాయి అయితే ఇట్టి వైర్ల కిందనే నిర్మాణం చేపడుతున్నారు ఇట్టి నిర్మాణానికి పైన ఉన్న హై టెన్షన్ వైర్లకు దూరం చాలా తక్కువ అసలు హై టెన్షన్ వైర్ల కింద నిర్మాణాలు చేపట్టకూడదు అని నిబంధనలు ఉన్నప్పటికీ ఇట్టి నిర్మాణదారులు ఏలాంటి అనుమతులు తీసుకోకుండా అధికారులను మరియు ఫిర్యాదుదారులను మభ్యపెట్టి భారీ ఎత్తున నిర్మాణాన్ని చేపడుతున్నాడు కావున అధికారులు పరిశీలించి వెంటనే ఇట్టి అక్రమ నిర్మాణాన్ని తొలగించి ఎలాంటి



ప్రమాదాలు జరగకముందే ప్రమాదాన్ని పసిగట్టి ప్రమాదం జరగకుండా చూసిన నాడే మనము నిజమైన ప్రజాసేవకులము అని గుర్తిస్తారు ప్రజలు కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి ఇట్టి అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్న యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తార్నాకలో ప్రభుత్వ స్థలాల కబ్జాపై డిప్యూటీ మేయర్ ఆగ్రహం

**- కబ్జాదారులపై కేసు నమోదు చేయండి**

**సికింద్రాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**సికింద్రాబాద్ తార్నాక డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ స్థలాల పై జరుగుతున్న అక్రమ కబ్జాలను పరిశీలించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టి.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా తార్నాకలోని వివిధ ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన వారు, అనధికార నిర్మాణాలు, భూమి ఆక్రమణలను గమనించారు. వెంటనే చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు



ప్రజల సొత్తు వాటిని ఎవరూ అక్రమంగా ఆక్రమించరాదు. ప్రజల సౌకర్యాల కోసం కేటాయించిన స్థలాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆక్రమణల పై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.స్థానికులు డిప్యూటీ మేయర్‌ను కలుసుకుని కబ్జాల కారణంగా ఎదురవుతున్న సమస్యలను వివరించగా వెంటనే స్పందించిన అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. కారుల స్పందనకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## హోప్ ఫౌండేషన్ సేవలు భేష్ : ఎస్ బి ఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి.



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్బంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి అన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 155వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్బంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ... కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. భారీ వర్షంతో తడుస్తూనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను విజయ లక్ష్మి అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా కొత్త అడుగు.,.

**సీఈఓ అర్వింద్ ద్వివేది తో జె.ఎం.ఆర్ టీమ్ సమావేశం...**
**నూతన సీఈఓ ని కలిసిన మాజీ కంటోన్మెంట్ బోర్డ్ సభ్యులు..**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 25. (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు నూతన సీఈఓ అర్విండ్ కుమార్ ద్వివేదిని కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో శనివారం హృదయపూర్వకంగా కలిసిన జె.ఎం.ఆర్ మాజీ బోర్డు సభ్యులు జె.లోకనాథం , పండు యాదవ్ , పి.శ్యామ్ కుమార్ , అనిత ప్రభాకర్, కుమారి నలిని కిరణ్ .ఈ సందర్భంగా వారు నూతన సీఈఓ ని శాలువాతో సన్మానించి, కంటోన్మెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు , భవిష్యత్ ప్రణాళికలపై స్నేహపూర్వకంగా చర్చించారు.

## సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మహేశ్వరం పద్మశాలి నాయకులు పెద్దమ్మ పెంటయ్య కౌకుంట్ల శ్రీనివాస్



**మహేశ్వరం, అక్టోబర్ 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, నవీన్ పద్మశాలి ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మహేశ్వరం గ్రామ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దమ్మ పెంటయ్య, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల శ్రీనివాస్ పద్మశాలి వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆహ్వానించారు.పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి సమిష్టిగా పని చేయాలని కోరారు.ప్రజా సంక్షేమాభివృద్ధి టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొడ్డు కృష్ణ యాదవ్, తెల్జీరి శ్రీశైలం యాదవ్, జెల్ల నాగేష్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మియాపూర్ బిజెపి నేతలు

**- గుండు గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ నాయకులు కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీ లో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార%శీ% నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జె. శ్రీను బూత్, అధ్యక్షుడు, వినాయక రాజ్, పరనంది నాగులు, రాము, లలిత, సుమలత, విజేందర్ సింగ్ ప్రభాకర్ మొదలగున్నవారు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగూడలో సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ కార్పొరేటర్ రాసూరి సునీత



**సికింద్రాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ మెట్టుగూడ డివిజన్‌లోని స్కైలాబ్ హెూటల్ సమీపంలో సీసీ రోడ్డు కొత్త నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పనుల నాణ్యతను పరిశీలించేందుకు స్థానిక కార్పొరేటర్ రాచూరి సునీత సంబంధించిన అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.ఈ రోడ్డు రద్దీగా ఉండే ప్రాంతంలో ఉండటంతో, వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సీసీ రోడ్డు పనులను ముందుకు తీసుకురావడంలో చొరవ చూపినందుకు స్థానిక ప్రజలు కార్పొరేటర్ రాచూరి సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.

# గోరక్షకుడు ప్రశాంతును పరామర్శించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కార్తీక రెడ్డి



**సికింద్రాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**
యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోరక్షకుడు ప్రశాంత్ అలియాస్ సోను సింగ్‌ను శనివారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ప్రశాంత్ కుటుంబానికి బీజేపీ పూర్తి మద్దతుగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. అలాగే ఆయన చికిత్స గురించి సీనియర్ వైద్యులతో మాట్లాడి, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, కనుకట్ల హరి, తార్నాక డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పేరుతో నకిలీ డాక్టర్ ఆగడాలు పేదల ప్రాణాలతో చెలగాటం

**- అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలు ప్రమాదంలో**







**సికింద్రాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ ప్రాంతం సీతాఫల్మండి డివిజన్ పరిధి, బ్రాహ్మణవస్తీలో నకిలీ డాక్టర్ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఘటన వెలుగులోకి రావడం కలకలం రేపింది. "శ్రీ బాలాజీ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్" పేరుతో నడుస్తున్న ఈ క్లినిక్ రెండు సంవత్సరాలుగా సరైన వైద్య అర్హతలు లేకుండానే కార్యకలాపాలు కొనసాగిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు తక్కువ ఖర్చుతో చికిత్స అందిస్తారని నమ్మి, తమ ఆరోగ్యాన్ని అతని చేతుల్లో పెట్టడం వల్ల అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "డాక్టర్" సర్టిఫికెట్ తగిన అర్హత లేకుండానే వాడుకుంటూ మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా నిరుపేద రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అర్హతలేని వైద్యుడు ప్రజల ప్రాణాల తో ఆడుకుంటూ**

ఈ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లో వైద్యం చేస్తున్న వ్యక్తి ఎలాంటి వైద్య విద్యనూ చదవలేదని, వైద్య మండలి అనుమతి కూడా లేనని ఆరోపణలు ఉన్నాయి. చిన్న జ్వరం, తలనొప్పి, గాయాలు వంటి సాధారణ సమస్యలకు మందులు ఇవ్వడం మొదలుకుని ఇంజెక్షన్లు, డ్రిప్‌లు పెట్టడం వరకు చేస్తున్నాడని స్థానికులు చెబుతున్నారు.ఒక రోగి పరిస్థితి తీవ్రమై, తర్వాత పెద్ద హాస్పిటల్‌కు తరలించాల్సి వచ్చిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

**హెల్త్ ఆఫీసర్ హెచ్చరికలు వృథా**

సికింద్రాబాద్ హెల్త్ ఆఫీసర్ శ్రీకాంత్ ను ఒక పత్రిక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ "ఈ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ అనుమతి లేకుండా నడుస్తోందని గుర్తించి, రెండు రోజుల క్రితం నోటీసు ఇచ్చాం. అయినప్పటికీ క్లినిక్ యథావిధిగా కొనసాగుతోంది. మేము పోలీస్ అధికారుల తో కలిసి క్లినిక్ యజమాని పై మళ్లీ చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.అయితే ప్రజలు మాత్రం అధికారుల చర్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. "నోటీసులు ఇచ్చి వదిలేస్తే సరిపోతుందా? ఎవరి ప్రాణం పోయిన తర్వాత మాత్రమే చర్యలు తీసుకుంటారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల్లో ఆగ్రహం నకిలీ వైద్యుల పై కఠిన చర్యలు డిమాండ్!**

బ్రాహ్మణ బస్తీ పరిధిలోని ప్రజలు, సమాజ సేవకులు, యువజన సంఘాలు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి."ఇలాంటి నకిలీ వైద్యులు పేదల జీవితాలతో ఆడుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ క్లినిక్ ను వెంటనే మూసివేయాలని, అర్హతలేని వ్యక్తిని అరెస్ట్ చేయాలని'' డిమాండ్ చేశారు.సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూప్రజల ఆరోగ్యం దేవుడిచ్చిన వరం. దాన్ని వ్యాపారంగా చేసుకుని ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న వారిని వదిలేస్తే, రేపు మరిన్ని క్లినిక్‌లు ఇలా విస్తరిస్తాయి. అధికారులు జాగ్రత్తగా వ్యవహరించి, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు.

**ప్రజల విజ్ఞప్తి ు ప్రాణాలు రక్షించండి**

సికింద్రాబాద్ ప్రజలు ఏకకంఠంగా చెబుతున్నారు మేము పేదవాళ్లం కాబట్టి మా ప్రాణాలు తక్కువ విలువైనవా నకిలీ డాక్టర్లను సహించకండి. వైద్య రంగంలో నేరస్తులుగా పరిగణించి కఠిన శిక్షలు విధించండి అని విజ్ఞప్తి చేస్తున్నారు.లిప్రజలు అధికారులు తక్షణమే స్పందించి ఈ క్లినిక్‌ను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.నకిలీ డాక్టర్‌ను అరెస్ట్ చేయాలని భవిష్యత్తులో ఇలాంటి నకిలీ క్లినిక్‌లు వెలసకుండా కఠిన పర్యవేక్షణ కొనసాగించాలని కోరుతున్నారు.ప్రజల ప్రాణాలు రక్షించండి నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోండి" అని సికింద్రాబాద్ ప్రజల గళం గట్టిగా వినిపిస్తోంది.

# సీతాఫల్మండి మీ సేవ సెంటర్ లో దరఖాస్తుల జాప్యం పై ప్రజల్లో అసంతృప్తి

**- చుట్టుపక్కల ఇంటర్నెట్ సెంటర్లలో దళారుల వ్యవస్థ**



**సికింద్రాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ సీతాఫల్మండి మీ సేవ సెంటర్ లో ధ్రువపత్రాల దరఖాస్తులు, వివిధ సేవలలో జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీతాఫల్మండి పరిసర ప్రాంతాలకు ఒకే మీసేవ సెంటర్ ఉండటంతో రోజుకు సుమారు 500 మంది వరకు జనాలు కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువపత్రాలు, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు వంటి దరఖాస్తుల కోసం ఈ సెంటర్‌ను ఆశ్రయిస్తున్నారు.అయితే సెంటర్‌లో సరైన పత్రాలు లేవు , సర్వర్ సమస్యలు వంటి ఉన్నాయని కారణాలు చెబుతూ ప్రజలను వెనక్కి పంపిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా అదనపు డబ్బులు చెల్లిస్తే మాత్రమే పనులు వేగంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ దరఖాస్తు సమర్పణకే రెండు రోజుల సమయం పట్టడంతో జనాలు ఇతర ఇంటర్నెట్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. మీ సేవ చుట్టూ దళారీ వ్యవస్థను నిర్మూలించి, పేద ప్రజలకు పారదర్శక సేవలు అందించాలంటూ స్థానికులు కోరుతున్నారు. ఈ అంశం పై విలేఖరి మీ సేవ సెంటర్ మేనేజర్ బాలరాజును సంప్రదించగా మా పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. సరైన పత్రాలు లేకపోవడంతో కొంతమందిని తిరిగి పంపిస్తున్నాం. ఎవరికైనా సరైన పత్రాలతో వస్తే వెంటనే దరఖాస్తులు స్వీకరిస్తాం" అని ఆయన తెలిపారు.

# బలమైన భక్తి,గొప్ప వినయపూర్వకమైన స్వభావానికి హనుమంతుడు ప్రసిద్ధి

**మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ ఓడ్డి**
**మల్లాపూర్ తండాలో హనుమాన్ ఆలయంలో**
**(శిఖర ప్రతిష్ట) కలశ కార్యక్రమం**
**రూ.8 లక్షలతో హనుమాన్ ఆలయ నిర్మాణం**
**భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన మాజీ ఎంపీపీ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి దంపతులు**





**నందిగామ, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** బలమైన భక్తి,గొప్ప బలం వినయపూర్వకమైన స్వభావానికి హనుమంతుడు ప్రసిద్ధని హనుమంతుడు రాముని పట్ల చూపిన అచంచలమైన భక్తిని ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుందని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో గణపతి హెూమం,నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన (శిఖర ప్రతిష్ట) కలశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరై శిఖర ప్రతిష్ట చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు మాజీ ఎంపీపీ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు.అలాగే రూ.8 లక్షలతో హనుమాన్ ఆలయాన్ని పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండి పాడిపంటలు సక్రమంగా పండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రవి నాయక్, కాట్న రాజు,పిఎస్సిఎస్ డైరెక్టర్ చిగ్ర రాజు, పాండు నాయక్,దశరథ్ నాయక్,మోహన్ నాయక్,చందర్ నాయక్,మాన్య నాయక్,తుల్చా నాయక్,శంకర్ నాయక్,రవి నాయక్,సోమ్లా నాయక్,లక్ష్మణ్ నాయక్,రాజు నాయక్,పీర్యా నాయక్,నరేష్ నాయక్,మాన్య నాయక్,తులసి రామ్ నాయక్, మహేందర్ నాయక్,దశరథ్ నాయక్,జగన్ నాయక్,వెంకటేష్ నాయక్,శంకర్ నాయక్,దేవేందర్ నాయక్,రాము నాయక్,రాజు నాయక్,శ్రీనివాస్ నాయక్, నరసింహారెడ్డి, దయానంద రెడ్డి,దామోదర్ రెడ్డి, జయేందర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,దయ్యాల మల్లేష్,రాములు గౌడ్, బోకుల రాజు,శ్రీరాములు,పాండు,మైలారం నరేందర్,మోడీ దర్శన్,రాజు గౌడ్,శివరాజ్ మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ ఓఆర్ఆర్ పై ట్రావెల్స్ బస్సు బోల్తా



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)** ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యం ఫలితంగా బస్సు ఔటర్ రింగ్ రోడ్ పై నుండి బోల్తా కొట్టి పలువురికి గాయాలు అయిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురవుతుం డడంతో ప్రయాణికులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు.

కర్నూలు జిల్లాలో వి కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన మరువక ముందే శనివారం తెల్లవారుజామున మరో ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాదు ఓ ఆర్ ఆర్ పై ప్రయాణికులతో మియాపూర్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న న్యూగో ట్రావెల్స్ ఎలక్ట్రికల్ బస్సు ఔటర్ రింగ్ రోడ్ పై నుండి బోల్తాపడడంతో పలువురు ప్రయాణికులు గాయాల పాలయ్యారు.అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి 12:35 సమయంలో ట్రావెల్స్ బస్సు( ఏపీ39 యూపీ 1963) డ్రైవర్ టోల్ ప్లాజా సమీపంలో నిర్లక్ష్యంగా అతివేగంగా డ్రైవింగ్ చేయడంతో ఈ సంఘటన జరిగిందన్నారు. ప్రమాద సమయంలో 9 మంది బస్సులో ఉన్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు అన్నారు.ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు గుంటూరుకు చెందిన షేక్ జహీర్, ఆకుల గాయత్రి, ప్రభాకర్ మంగళగిరి కి చెందిన కస్తికు శుభాష్ గాయాల పాలయ్యారు, వీరిని హయత్ నగర్ లోని సన్ రైస్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. గుంటూరుకు చెందిన మౌనిక, ప్రత్యూష, బస్సు డ్రైవర్లు వీరాంజనేయరెడ్డి, శ్రీనివాస్ లను కంచన్ బాగ్ లోని డి ఆర్ డి ఓ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు.

# జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల విజయానికి కంటోన్మెంట్ నాయకుల ము కృషి చేస్తాము .

## తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశానికి హాజరైన బోర్డు మాజీ సభ్యులు

**కంటోన్మెంట్ ,అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి ):**జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి జరుగనున్న ఉపఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ను గెలిపించుకోవడం కోసం కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పార్టీ కార్య కర్తలు అభిమానులు అంత కృషి చేస్తాము అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు , జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు సమీపిస్తుండటం తో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను , కార్యకర్తలను సమన్వయం చేస్తూ వారిలో ఉత్సహాన్ని నింపడం కోసం శనివారం తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీర్ కంటోంమ్నెట్ ప్రాంతానికి చెందిన బోర్డు మాజీ సభ్యులు , కార్యకర్తలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా అయన వారికీ దిశా నిర్ధేశం చేసారు, ప్రతికి ఒకరు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపుకోసం కృషి చేయాలనీ సూచించి నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు , ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ ,



బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ గజ్జెలు నగేష్ ,బోర్డు మాజీ సభ్యులు, పాండు యాదవ్, నళిని కిరణ్ , అనిత , శ్యామ్ కుమార్ , బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ టీ ఎన్ శ్రీనివాస్ , తెలంగాణ ఉద్యమకారులు , వార్డు ప్రసిడెంట్లు , నాయకులు తదితరులు పాల్గున్నారు.

# నంబర్ప్లేట్ లేకుండా ఏడాది నుంచి రోడ్డుపై భారీ వాహనం పార్కింగ్

### స్థానికులు ఆందోళన, పోలీసుల నిర్లక్ష్యం పై ఆగ్రహం



**సికింద్రాబాద్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** పద్మారావు నగర్లో యూనియన్ బ్యాంక్ ఎదుట గత సంవత్సరం నుంచి నంబర్ప్లేట్ లేకుండా ఒక భారీ వాహనం రోడ్డు పై పార్క్ చేయశారు అని స్థానికులు తెలిపారు . రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ఇంత కాలం వాహనాన్ని అక్కడే చేయడం, ఎవరిదో తెలియకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.స్థానికుల వివరాల ప్రకారం, ఆ వాహనం గత సంవత్సరం నుంచే అదే స్థలంలో కనిపిస్తుందిఅన్నారు. వాహనం యజమాని ఎవరో, ఎందుకు నంబర్ ప్లేట్ తీసి పెట్టలేదో, వాహనాన్ని ఎవరు విడిచిపెట్టారో ఇప్పటివరకు ఎవరికీ తెలియలేదు. ఇలాంటి వాహనాలను అసాం ఘిక కార్యక్రమాల్లో ఉపయోగిస్తూ ప్రజలకు, పోలీసులకు సవాలు విసురుతున్నారంటూ ఆందోళనలున్నాయి. స్థానికులు ఆ వాహనం పై వేగంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంత పెద్ద వాహనం రోడ్డు పై ఉంటే ట్రాఫిక్ పోలీస్ లు అటు లాండర్ పోలీస్లు ఇంతగా నిర్లక్ష్యంగా ఉండటం ఆశ్చర్యకరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైద్యులు.. కనిపించే దేవుళ్ళు

- **ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి**
- **ఘనంగా అధ్యాయ 2025 వేడుకలు**



**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** సమాజంలో కనిపించే దేవుళ్ళు డాక్టర్లు అని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలలో మూడు రోజులు పాటు సాగిన అధ్యాయ 2025 ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రభుత్వ చీఫ్ విఫ్ వైద్య కళాశాల చైర్మన్ పట్నం మహేందర్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్యులు కనిపించే దేవుళ్ళు అని అన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రజల యొక్క రోగాలు నయం చేసి వాళ్లకి పునర్జన్మ ప్రసాదించే వైద్యులకు సమాజంలో ఎంతో గుర్తింపు గౌరవం ఉందన్నారు. కరోనా లాంటి మహమ్మారితో పాటు అనేక వ్యాధులు సాంకేతిక యుగంలో మానవాళిని భయపెట్టి వైద్య రంగానికి సవాలు విసురుతున్నాయి అన్నారు. వైద్యులు ఎప్పుడు పరిశోధకుడే అన్న విషయం గుర్తుంచుకొని పేదలకు మంచి వైద్యాన్ని అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడలలో రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జోయా రాణీ, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, మాణిక్య రెడ్డి, మెడికోలు సిబ్బంది పాల్గొన్నారు.



## తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట్, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి)** తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ విచ్చేసి ఎద్దు నాగేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మాజీ జడ్పీటీసీ సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మన్నే బిక్షపతి యాదవ్, టీ ఆర్ రవీందర్ గౌడ్, ఎద్దు శ్రీనివాస్ యాదవ్, మన్నే మల్లేష్ యాదవ్, గోమాజిపేట మహేష్ యాదవ్, రంగు ప్రవీణ్ గౌడ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన బోరబండ బి.సి నాయకులు





**బోయిన్ పల్లి,అక్టోబర్ 25:(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బోరబండ డివిజన్ పరిధిలో బి.సి సంఘాల నాయకులతో ప్రిపరేటరీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఓబిసి రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు ధర్మారావు, అరుణతార, మాజీ ఎం.బి.సి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, చీర శ్రీకాంత్, ఏనుగుల తిరుపతి, సుధ, సత్యమూర్తి, శరత్, ఠాకూర్, రవి, ఎస్.ఆర్. మల్లేష్, ఆనంద్, వ్యాస్, సునీల్ కుమార్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు రాబోయే ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుకోసం బి.సి సంఘాల సమన్వయంతో బలమైన ప్రచార వ్యూహం రూపొందించాలని సూచించారు.

## కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ ను వీడిన సీనియర్ నాయకుడు ఉద్యమ కారుడు శీలం వీరేందేర్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25(ప్రజా జ్యోతి)**మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉద్యమ కారుడు శీలం వీరేందర్ పార్టీలో సరైన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యమం చేసి రాష్ట్రం తెచ్చు కున్నామని,10ఏళ్ళ పాటు పార్టీ ప్రభుత్వం ఉన్న 25 పాటు పార్టీ లో పనిచేసిన చాలా మందికి సరయిన గుర్తింపు లేదు అన్నారు. అందుకేప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం జాగృతి జనం బాట మొదలెట్టిన కవితక్క ఆశయం సాధనలకు భాగం కావాలని నేడు కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారన్న , ఐటీ విభాగం అధ్యక్షులు, మహిళా విభాగం ఉపాధ్యక్షులు లలిత, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ యాదవ్ మరియు తెలంగాణ జాగృతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో కొత్త ఎంబీఏ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతోత్సవం




**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి** కెజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (కె జీఆర్ఐటిఏం) లో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రవేశోపన్యాస కార్యక్రమం (ఒరియంటేషన్ ప్రోగ్రాం) ఉత్సాహభరితంగా, ఘనంగా, మరియు అత్యంత ప్రేరణాత్మకంగా నిర్వహించారు. కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థుల విద్యా ప్రయాణానికి ఇది ఒక విశిష్ట ఆరంభంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, మరియు ప్రపంచ స్థాయి మేనేజ్‌మెంట్ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "ఎంబీఏ చదవడం అనేది కేవలం ఒక డిగ్రీ పొందడం కాదు, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఒక ఆధ్యాత్మిక విద్యా యాత్ర" అని అన్నారు విద్యార్థులు సమాజ అభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని అందించాలన్న దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు కళాశాల చైర్మన్ డాక్టర్ కె. గోవిందరెడ్డి మాట్లాడుతూ, కెజీఆర్ సంస్థ స్థాపన వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం పరిశ్రమ ఆధారిత మేనేజ్‌మెంట్ విద్యను అందించడం అని అన్నారు. "ఇక్కడ విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం చదవడం కాదు, భవిష్యత్తు నాయకులుగా ఎదగడం కోసం శిక్షణ పొందుతునా ్నరు" అని గోవిందరెడ్డి అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం పెంపొందించడం చాలా అవసరమని నొక్కిచెప్పారు. నియమిత హాజరుతో క్రమశిక్షణతో విద్యను కొనసాగించే విద్యార్థులకు నెలవారీ స్కాలర్‌షిప్ అందించనున్నట్లు సభ ముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలోప్రధాన అతిథి ప్రొఫెసర్ జి. నరేశ్‌రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఉన్న నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ జ్ఞానం, మరియు నాయకత్వ లక్షణాలను అవలంబించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అందుకు అనుగుణంగా మనం నేర్చుకునే పద్ధతులు కూడా మారాలి. ఎంబీఏ విద్యార్థులు నిరంతరం తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ, సమాజం కోసం కొత్త ఆవిష్కరణలు చేయగలగాలి" అని నరేష్ రెడ్డి సూచించారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయంగా ఉద్యోగాలను సృష్టించే దిశగా ఆలోచించాలని ప్రేరణాత్మకంగా పిలుపునిచ ్చారు.అలాగే ఈ కార్యక్రమంలోడా. ఎం. అనిల్ రమేశ్ ఐ సి బి ఏం-స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎక్సిలెన్సు లో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్న ఆయన, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా వేగంగా ఎదుగుతున్న నేపథ్యంలో మేనేజ్‌మెంట్ విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. "భారతదేశం వ్యాపార రంగంలో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఎంబీఏ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, భారతీయ మేనేజ్‌మెంట్ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలి" అని అన్నారు.కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి. రమణారావు కెజీఆర్ సంస్థ విద్యార్థుల అభివృద్ధికి అందిస్తున్న సౌకర్యాలు, విద్యా వనరులు, పరిశోధనా మద్దతు వ్యవస్థలు, మరియు పరిశ్రమలతో అనుసంధానాలను వివరించారు. "మా లక్ష్యం విద్యార్థి సమగ్ర అభివృద్ధి. కెజీఆర్ లో ప్రతీ విద్యార్థి ప్రొఫెషనల్‌గా, ఆత్మవిశ్వాసంతో, మరియు నైతిక విలువలతో ఎదగాలని మా సంకల్పం" అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో సెక్రటరీ శ్రీ కె. నితిన్‌రెడ్డి ప్రధాన అతిథులు, అధ్యాపకులు, మరియు విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "కెజీఆర్ కుటుంబంలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థి కొత్త ఆశయాలతో, భవిష్యత్తును తీర్చిదిద్దే సంకల్పంతో ఉన్నారు. మేము ఆ ప్రయాణంలో ప్రతి అడుగులోనూ మీకు తోడుగా ఉంటాము" అని అన్నారు.తరువాత ఎంబీఏ విభాగాధిపతి ప్రొఫెసర్ సునీత కోర్సు నిర్మాణం, సబ్జెక్టుల పట్ల అవగాహన, పరిశోధనా అవకాశాలు, మరియు ప్రాజెక్ట్ పనితీరుపై విద్యార్థులకు సమగ్ర వివరణ ఇచ్చారు. ఆమె విద్యార్థులను ఉత్సాహం, క్రమశిక్షణ, మరియు దృఢనిశ్చయంతో తమ విద్యా యాత్రను ప్రారంభించమని సూచించార ు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం క్యాంపస్ ఉత్సాహభరితంగా కళకళలాడింది. కొత్త విద్యార్థుల కళ్లలో భవిష్యత్తుపై విశ్వాసం, కృతజ్ఞత, మరియు స్ఫూర్తి ప్రతిఫలించాయి. ఈ ప్రవేశోపన్యాస కార్యక్రమం కెజీఆర్ విద్యార్థుల జీవితంలో ఒక అద్భుతమైన ఆరంభ ఘట్టంగా నిలిచింది.

# రాజేంద్రనగర్ లో ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ అధికారుల తనిఖీలు

**- నిబంధనలు పాటించని 2 బస్సులు సీజ్,3 బస్సులపై కేసులు నమోదు**
**- నిబంధనలు అకతిక్రమించి బస్సులు నడిపితే కఠిన చర్యలు తప్పవు**
**- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఉపాసిని**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** కర్నూల్ లో జరిగిన ప్రైవేట్ బస్ ట్రావెల్ దగ్ధం ఘటన నేపథ్యంలో బెంగుళూరు వైపు నుండి హైదరాబాద్ వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులను ఆర్టీఏ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేశారు.రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉపాసిని ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గగన్ పహాడ్ లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.నిబ్బందులను పాటించని రెండు బస్సులను సీజ్ చేసి, మరో మూడు బస్సులపై కేసుల్లో చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి అని, కానీ కర్నూలు ఘటన నేపథ్యంలో మరిన్ని తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు.






ప్రైవేట్ బస్సులలో డ్రైవర్ తో పాటు సెకన్డ్రైవర్ ఉన్నాడా లేడా అని, కెపాసిటీ మించి బస్సులలో ప్రయాణికులను ఎక్కించడం, ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్, బస్సులకు సంబంధించిన డాక్యుమెంట్ పత్రాలన్నీ ఉన్నాయా లే అని తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిబంధనలకు అధిక్రమించి బస్సులను నడిపితే కఠిన చర్యలు తీసుకొని సీట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు.

# పార్టీలకతీతంగా నియోజకవర్గం అభివృద్ధి

**ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం**
**అందరి సహకారంతోనే అభివృద్ధి చేస్తున్నాం**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**నార్సింగి మున్సిపాలిటీలో 9.55 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** పార్టీలకతీతంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో 9.55 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శనివారం నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించడం వల్లే నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లడం జరిగిందన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీలోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో మరిన్ని నిధులు తీసుకువచ్చి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ నాగపూర్ణిమ శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శివారెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ డిఈఈ నరేష్ కుమార్, ఎఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స నిర్వహించిన కేర్ హాస్పిటల్స్



**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :** మలక్‌పేట లోని కేర్ హాస్పిటల్స్‌లో వైద్యులు నల్గొండకు చెందిన 69 ఏళ్ల ఎల్లయ్యపై అరుదైన, అత్యంత క్లిష్టమైన హృదయ శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో పాటు ఇతర శారీరక ఇబ్బందులున్న రోగికి కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ తోపాటు హై-రిస్క్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేశారు. కఠిన పరిస్థితుల్లో జరిగిన ఈ ఆపరేషన్ విజయవంతం అవడంతో రోగి త్వరగా కోలుకుంటున్నారు. ఈ విజయంతో కేర్ హాస్పిటల్స్‌లో ఉన్న అధునాతన గుండె చికిత్స సదుపాయాలు, నిపుణుల జట్టు కృషి, వైద్య నైపుణ్యం మరోసారి ప్రతిఫలించింది. ఈ సంక్లిష్ట శస్త్రచికిత్స గురించి మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ సీనియర్ కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జన్ డా.సుధీర్ గంద్రకోట మాట్లాడుతూ యాక్టివ్ ఇన్ఫెక్షన్, బహుళ అవయవాల పనితీరు తగ్గిన రోగికి కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ తో పాటు అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయడం చాలా సవాలుతో కూడుకున్న పని అన్నారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్స మా సర్జరీ, అనస్థీషియా, క్రిటికల్ కేర్ బృందాల సమిష్టి కృషిని చూపిస్తుందని, రోగి ఆరోగ్యం మెరుగుపడేందుకు అందరూ అహర్నిశలు శ్రమించారని తెలిపారు. ంమలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల మాట్లాడుతూ ఈ కేసు కేర్ హాస్పిటల్స్‌లో ఉన్న అధునాతన వైద్య నైపుణ్యం, జట్టుకృషికి మంచి ఉదాహరణ అన్నారు. ఎంత క్లిష్టమైన పరిస్థితుల్లోనైనా తమ వైద్యులు ప్రాణాలను రక్షించేందుకు ఎప్పుడూ అదనపు కృషి చేస్తారని అన్నారు. ప్రపంచ స్థాయి సదుపాయాలతో కూడిన సంరక్షణతో మలక్‌పేట హాస్పిటల్ లో ఇలాంటి అత్యాధునిక హృదయ చికిత్స అందించడం తమకు గర్వకారణమని తెలిపారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**మిగిలి ఉన్న అభివృద్ధి పనులన్నింటిని త్వరగా పూర్తి చేస్తా**
**మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పనుల్లో భాగంగా నూతన సిసి రోడ్ పనులు అదేవిధంగా పెండింగ్లో ఉన్న పలు పనులపై శనివారం జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారంతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజలను నేరుగా అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు మంజూరు అయ్యి అర్ధార్థంగా ఆగిపోయిన 50 లక్షల రూపాయలు విలువ గల సిసి రోడ్ పనులు పున ప్రారంభించబడ్డాయని, దీని ద్వారా దాదాపు గగన్ పహాడ్ బస్తీలలో రోడ్లు వేస్తారని, ఇంకా మిగిలి ఉన్న పలుచోట్లలో సెకండ్ ఫేస్ లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు.అభివృద్ధి పనులు నాణ్యత లోపాలు పాటిస్తూ ఎక్కడ రాజీ పడకుండా నాణ్యమైన రోడ్లు వేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమున్న చోట భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ నూతన పైప్ లైన్ కొరకు అధికారులతో పర్యవేక్షించడం జరిగిందన్నారు. అదేవిధంగా హైవే రోడ్డు ప్రాంగణం సరిహద్దు లో రోడ్డు దెబ్బతిని ప్రజలు రాకపోకలకు వాహనదారుల ఇబ్బందిగా ఉందని ఈ యొక్క విషయాన్ని ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ సిబ్బందితో మాట్లాడి వీలైనంత తొందరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వినయ్,గగన్ పహాడ్ భారత్ యూత్ క్లబ్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు నిశ్చితార్థానికి బంధువులను, గ్రామస్తులను విమానంలో గోవా తీసుకెళ్లే వ్యాపారవేత్త

**500 మందికి టికెట్లు బుక్ చేసి గోవా తీసుకెళ్లిన వ్యాపారవేత్త**
**ప్రతి ఒక్కరిని విమానం ఎక్కించాలనేదే మానాన్న కోరిక**
**- వ్యాపారవేత్త మేకల అయ్యప్ప కూతురు కావ్య**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరిని విమానం ఎక్కించాలనేదే మానాన్న కోరిక అని నాగర్ కర్నూల్ కు చెందిన వ్యాపారవేత్త మేకల అయ్యప్ప కూతురు కావ్య అన్నారు.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాగర్ కర్నూల్ జోహార్ నగర్ కు చెందిన వ్యాపారవేత్త మేకల అయ్యప్ప కొడుకు మేకల జగపతి నిశ్చితార్థం ఆదివారం గోవాలో ఉండడంతో తన బంధువులను, గ్రావ ఎస్తులను దాదాపు 500 మందికి విమానంలో టికెట్లు బుక్ చేసి శంషాబాద్ విమానాశ్రయం నుండి గోవా తీసుకెళ్లారు.వ్యాపారవేత్త మేకల అయ్యప్ప కూతురు కావ్య మాట్లాడుతూ ఒక రైతుగా మా నాన్న అయ్యప్ప ఎంతో కష్టపడి, ఓ బిల్డర్ గా వ్యాపారం చేసి అభివృద్ధి చెందారని అన్నారు. అదే కృతజ్ఞతతో మా బంధువులతో పాటు గ్రామస్తులను కూడా దాదాపు 500 మందికి ఎప్పుడు విమానం ఎక్కని వారికే విమానం టికెట్లు బుక్ చేసి మా తమ్ముడు మేకల జగపతి నిశ్చితార్థం గోవాలో ఉండడంతో వారందరినీ విమానంలో తీసుకెళ్లడం జరిగిందన్నారు. విమానంలో ఎక్కని వారిని విమానంలో తీసుకెళ్తే వారి ముఖంలో చిరునవ్వులు చూడాలని ఉద్దేశంతోనే మా నాన్న మేకల అయ్యప్ప ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు.

## ఎం టి ఏ ఆర్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా మాయ రామయ్య ఘనవిజయం

**- శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గలబాలానగర్ పారిశ్రామికవాడలో ఉన్న ఎం టి ఏ ఆర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో శనివారం యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కంపెనీ ప్రధాన కార్యదర్శి గా మాయ రాజయ్య సారథ్యంలో కార్మికుల ఆశాజ్యోతి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు)తరపున పోటీ చేసి సమీప బిఎంఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ రఘునందన్ రావు పై ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జనరల్ సెక్రటరీ మాయ రాజయ్యను ఇతర నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాల నర్సయ్య, కిరణ్, రాజేష్, సుధాకర్, కిశోర్ ఇతర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యకు తక్షణ పరిష్కారం..

**నాగనేని సరిత ఆదేశాలతో చిన్న కమేళాలో మాన్హోళ్ల శుభ్రం..**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 25. (ప్రజజ్యోతి):**కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ 7వ వార్డ్ సీనియర్ లీడర్ ఎన్. సరిత ఆదేశాల మేరకు శనివారం చిన్న కమేళా, 7వ వార్డ్ పరిధిలోని మాన్హోల్స్ శుభ్రపరిచే కార్యక్రమం గల్ఫర్ వాహనం,ఎస్‌సీబీ సిబ్బంది సహకారంతో చేపట్టడం జరిగింది.స్థానిక నివాసులు ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు వారు సరిత కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేష్,అను,రాజు,కస్తూరి, కమల తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి జనంబాట" కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 25,(ప్రజా జ్యోతి)** సామాజిక తెలంగాణ,సమాన న్యాయం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తల పెట్టిన "జాగృతి జనంబాట" కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిజామాబాదు జిల్లాకు అధినేత్రి కవిత వెంబడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాట రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్,కార్యదర్శి అర్చన సేన పతి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా,రామ్ కోటి, బండారిలావణ్య గౌడ్,సోషల్ మిడియా కన్వీనర్ వర్ష,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, బాలాజీ ఉదయ్,ఉండెల బాబురావు,విద్యార్థి విభాగం రాముయాదవ్ నవీన్ గౌడ్ తదితరులు తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు ఊపిరిగా, బడుగులకు బాసటగా, ఆదివాసులకు,అమరుల కుటుంబాలకు అండగా,నిరుద్యోగులకు మద్దతుగా , సామాజిక న్యాయమే లక్యంగా జనాన్ని జాగృతి చేయడం కోసం ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచుపడం కోసం తలపెట్టిన జనం బాటలో భాగంగా మేధావులతో సమాలోచన చేసి ప్రజలతో మమేకం అయ్యే ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి నూతన ఒరవడిని తీసుకువస్తుందిని పాండురంగా రెడ్డి అన్నారు.

## నెల రోజులుగా కన్పించని హుక్మత్ రావల్.. ఆచూకీ కోసం బస్తీవాసుల నిరసన... ప్రత్యేక బృందాలతో గాలిస్తామన్న పోలీసులు...



**బోయిన్‌పల్లి,అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ లో నివాసం ఉంటున్న ఓ బాలుడు నెల రోజుల క్రితం అదృశ్యమైన ఘటన శనివారం ఆందోళనకు దారితీసింది. బాలుడి ఆచూకీ ఇంతవరకు లభించకపోవడంతో, అతని బంధువులు, బస్తీ ప్రజలు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.వివరాల్లోకి వెళితే.. యాప్రాల్‌కు చెందిన నేపాల్ మూలాలున్న హుక్మత్ రావల్ (16) గత నెల రోజులుగా కనపడకుండా పోయాడు. బంధువులు అన్నిచోట్లా గాలించినా ఫలితం లేకపోయింది. హుక్మత్ రావల్‌కు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. బాలుడు ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డ్ అయినట్లు స్థానికులు తెలిపారు.తమ ఫిర్యాదుపై పురోగతి లేకపోవడంతో ఆందోళనకు దిగిన బంధువులకు పోలీసులు నచ్చజెప్పారు. బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడతామని వారు హామీ ఇవ్వడంతో బంధువులు నిరసన విరమించారు.

## కాలనీవాసుల ఫిర్యాదుపై తక్షణ స్పందన..

### పార్క్ స్థలం కబ్జా యత్నం భగ్నం.. ఫెన్సింగ్ వేయించిన 'హైడ్రా' అధికారులు




**బోయిన్ పల్లి, అక్టోబర్ 25. (ప్రజాజ్యోతి):** అల్వాల్ మచ్చబొల్లారంలోని సర్వే నంబరు 164లో ఉన్న 520 గజాల విలువైన పార్క్ స్థలాన్ని 'హైడ్రా' అధికా రులు కబ్జాదారుల బారి నుండి కాపాడారు.శ్రీసాయి సూర్య ఫేజ్–2 కాలనీకి కేటాయించిన ఈ పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపిస్తూ కాలనీవాసులు గురువారం నాడు 'హైడ్రా' కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందిం చిన కమిషనర్ ఆదేశాల మేరకు, అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. విచారణ అనం తరం, శనివారం ఉదయం 'హైడ్రా' సిబ్బంది సదరు పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయించి, పూర్తి రక్షణ కల్పించారు. తమ ఫిర్యాదుపై కేవలం 48 గంట ల్లోనే స్పందించి, పార్క్ స్థలాన్ని కాపాడిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలనగర్ పారిశ్రామిక వాడలోని లఎం టి ఏ ఆర్ కంపెనీలో శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం

- కార్మికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తా
- కార్మికుల హక్కుల సాధనలో రాజీ పడే ప్రసక్తే లేదు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ పారిశ్రామిక వాడలోని ఎం టి ఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీలో శనివారం జరిగిన కార్మిక సంఘం ఎన్నికలలో బి.ఆర్.టి.యు అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తన సమీప ప్రత్యర్థి బిఎమ్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పై ఆరు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రధానంగా మూడు యూనియన్లు పోటీలో పాల్గొన్నాయి. బి ఆర్ టి యు తరపున శ్రీనివాస్ గౌడ్, బి ఎం ఎస్ తరపున రఘునందన్ రావు, సి ఐ టి యు అభ్యర్థిగా చుక్క రామయ్య లు పోటీ చేశారు. మొత్తం 463 ఓట్లు పోలు అవ్వగా శ్రీనివాస్ గౌడ్ కు (బి ఆర్ టి యు )193, రఘునందన్ రావు (బి ఎం ఎస్) 187, సిఐటియు అభ్యర్థి చుక్క రామయ్యకు 83 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా బి ఆర్ టి యు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సవాల జరుపుకున్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విజయంలో కీలకపాత్ర వహించిన ప్రధాన కార్యదర్శి అభ్యర్థి మాయ రాజయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వారి హక్కులను కాపాడడానికి తాను నిరంతరం శ్రమిస్తానన్నారు. హక్కుల సాధనలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- డ్రగ్స్ గంజాయి పై ప్రత్యేక నిఘా
- సైబర్ నేరాలు పల్లెలకు విస్తరించాయి
- సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి
- చేవెళ్లలో కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించిన సిపి





**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**రోడ్డు ప్రమాదాన్ని నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డ్రగ్స్ గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి అన్నారు. శనివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నూతన ఓలా స్కూటీలను సిపి అవినాష్ మహంతి ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు పెట్రోలింగ్ కేసుల చేదన కోర్టు కేసులు రౌడీషీటర్స్ పై నిఘా మిస్టరీ కేసుల ఇన్వెస్టిగేషన్ నేరాల తగ్గింపుకు చేస్తున్న ప్రయత్నాలు తదితర వాటినీ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రాంతంలో గేటెడ్ కమ్యూనిటీస్ రిసార్ట్స్ కమర్షియల్ ప్రాజెక్టు ఫామ్ హౌస్ ఏర్పాటు కావడంతో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది అన్నారు. దీంతో తరుచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గతంలో సైబర్ నేరాలు పట్టణ ప్రాంతంలో మాత్రమే జరిగేవని ప్రస్తుతం సైబర్ నేరాలు గ్రామాల్లో సైతం జరుగుతున్నాయన్నారు. గత సంవత్సరం 13000 సైబర్ కేసులు నమోదు కాగా రూపాయలు 780 కోట్లను సైబర్ నేరస్తులు కాజే చేశారని తెలిపారు. ప్రస్తుత ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన వచ్చిందని ఈ సంవత్సరం సైబర్ నేరాలు 25% తగ్గాయని ఆయన అంచనా వేశారు. డిజిటల్ అరెస్టులు కూడా తగ్గాయన్నారు.

**డ్రగ్స్ గంజాయి పై ప్రత్యేక నిఘా**

డ్రగ్స్ గంజాయి పై ప్రత్యేకంగా పెట్టినట్లు సిపి అవినాష్ మహంతి స్పష్టం చేశారు. చేవెళ్ల ప్రాంతంలో చాలా ఫామ్ హౌస్ లో ఉన్నాయని అందులో తరచూ వివిధ రకాల ఈవెంట్లు జరుగుతుండడంతో గంజాయి డ్రగ్స్ సప్లై దారులపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని వెల్లడించారు.

**చేవెళ్లలో 551 సీసీ కెమెరాలు**

చేవెళ్ల కంట్రోల్ రూమ్ లో 551 సీసీ కెమెరాలు 12 ఎల్ఈడి స్క్రీన్ లను స్థానిక ప్రజల సహకారంతో టీవీలు ఏర్పాటు చేశామని సిపి తెలిపారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూమ్ తో చేవెళ్ల పట్టణం 20 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేశామని వెల్లడించారు. కెమెరాల పనితీరు పరిశీలించేందుకు సాంకేతికపరమైన టీమ్ ఏర్పాటు చేశామన్నారు. నేరాల పరిశోధన రోడ్డు ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ను స్థానిక ప్రజల సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. చెవెళ్ల పోలీస్ స్టేషన్ పనితీరుకు సీఐ సిబ్బందికి సిపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ అదనపు డీసీపీ శ్రీనివాస రావు ఏసీబీ కిషన్ గౌడ్, సిఐ భూపాల్ శ్రీధర్ డిఐ సిఐ ఉపేందర్ ఎస్సైలు సంత ోష్ రెడ్డి వనం శిరీష బి శిరీష తేజశ్రీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్



**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని కందవాడ పలుగుట్ట నారాయణదాసుగూడ కు గత నెల రోజులుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు నాన్న ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. వికారాబాద్ కంట్రోలర్ ను అడిగితే అవును నెలరోజుల నుంచి బస్సులు రావడం లేదని అన్నారు వికారాబాద్ డిపో మేనేజర్ కు కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కి విన్నవించారు. ప్రతి గ్రామానికి పాఠశాలల కళాశాలల సమయానికి అనుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# మహిళలకే ప్రత్యేకమైన రాత్రి పరుగు





5వ ఎడిషన్ స్టార్‌లైట్ స్ట్రైడ్స్ ఉమెన్స్ నైట్ రన్ 2025లో 1000 మందికి పైగా మహిళలు పాల్గొన్నారుశేరిలింగంపల్లి,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో, శనివారం రాత్రి గచ్చిబౌలిలో స్టార్‌లైట్ స్ట్రైడ్స్ %-% ఉమెన్స్ నైట్ రన్ 2025 యొక్క 5వ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. మహిళల భద్రత, ఆరోగ్యం, శక్తివంతతకు అంకితమైన ఈ రాత్రి పరుగు కార్యక్రమంలో 1,100 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పరుగు కార్యక్రమాన్ని మహిళల భద్రత డీసీపీ సృజన, కలామందిర్ డైరెక్టర్ కళ్యాణ్, హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ లు ఫ్లాగ్ ఆఫ్ చేశారు.ఈ సందర్భంగా తరఫున 20 మ ంది శిక్షణ పొందిన ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించి సురక్షిత,సమన్వయంతో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళలకు మాత్రమే ప్రత్యేకంగా నిర్వహించిన ఈ రాత్రి పరుగు లో ఇంతమంది పాల్గొనడం చాలా ప్రేరణనిచ్చే విషయం,అని డీసీప సృజన అన్నారు.మహిళలు కూడా శక్తి, సౌందర్యంతో పరుగెత్తగలరు ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాలకు కలామందిర్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుంది,అని కళ్యాణ్ తెలిపారు.సాంప్రదాయానికి చక్కని రంగు అద్దుతూ,చీర కట్టిన రన్నర్స్ (సారీ రన్నర్స్) కూడా పాల్గొన్నారు.వారి పాల్గొనడం ఈ రాత్రి యొక్క ప్రధాన ఆకర్షణగా నిలిచింది.మరో ప్రత్యేక కార్యక్రమం విమెన్స్ కౌచ్25కే' ఇది హైదరా బాద్ రన్నర్స్ సొసైటీ రూపొందించిన 6 వారాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 180 మంది మహిళలు తమ 5కే గ్రాడ్యుయేషన్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు, వీరిని మార్గదర్శకులైన 22 మంది మహిళా మెంటర్స్‌ను వేదికపై సత్కరించారు.సాయంత్రం చివర్లో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఇన్ సారీ, విన్ బిగ్" పోటీ ప్రధా న ఆకర్షణగా నిలిచింది. విజేతలకు రూ.2 లక్షల విలువైన గిఫ్ట్ వౌచర్లు బహుమతిగా అందజేశారు.విమెన్స్ నైట్ రన్ 2025 మహిళల భద్రత, ఆరోగ్యం, మరియు సమానత్వానికి కట్టుబడి ఉన్న హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ యొక్క నిబద్ధతను మరోసారి ప్రతిపాదించింది

# సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆంజనేయులు చేతులు మీదుగా డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు






**మొయినాబాద్ బీఅక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో 10వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే శనివారం నిర్వహించడం జరిగింది,డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించడం జరిగింది, ఈ కార్యక్రమం లో సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ పార్మటి ఆంజనేయులు మాట్లాడుతూ డిగ్రీ పట్టా పొ%శీ% దడానికి విద్యార్థులు ఏ విధాగా అయితే మూడు సంవత్సరాలు ప్రణాళిక బద్దంగా చదివి విజయం సాధించారూ, అదే విదంగా అనుకున్న లక్షాన్ని సాధించే విదంగా ప్రణాళిక బద్దగా చదివి జీవితములో ఉన్నత స్థానములో స్థిరపడాలని తెలియచేయండం జరిగింది.జీవితంలో స్థిరపడి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఉండాలని ఆకాచించారు.డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులు కళాశాల అధ్యాపకులు నేర్పిన సన్మార్గం లో నడుచుకుంటూ అనుకున్న లక్ష్యలాను సాధిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పార్మటి ఆంజనేయులు,కరెస్పెండెంట్ ఉమాకాంత్ డైరెక్టర్స్ లింగం,రామకృష్ణ అధ్యాపకులు మహేందర్,రవి,షీలా,ప్రసన్న, ప్రియాంక,నవనీత, మహేష్,గణేష్,ప్రవీణ్,తైసీన్,శ్రీలత పాల్గొన్నారు.

# విద్యార్థులకు నేరాల పట్ల అవగాహనక కార్యక్రమం

### -మైనర్ విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు

### ఎస్ఐ నుమాన్ అలీ



**బషీరాబాద్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి** విద్యార్థులకు నేరాల పట్ల అవగాహన కార్యక్రమం బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు శనివారం రోజు నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్న బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నుమాన్ అలీ బషీరాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ విద్యార్థులకు నేరాల పట్ల అవగాహన కలిగి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు నుంచి విచారణ వరకూ జరుగే ప్రక్రియను సులభంగా వివరించడంతో పాటు, బాధితుల భద్రత కోసం తీసుకునే చర్యలపై విద్యార్థులు తెలుసుకోవాల్సిన అంశాలను తెలియజేశారు. ఈవ్‌టీజింగ్, వేధింపులు, డ్రగ్స్ వ్యసనాలు, సైబర్ మోసాలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి నేరాల భారిన పడకుండా రక్షించుకునే మార్గాలను విద్యార్థులకు చెప్పారు. మైనర్ విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టపరంగా నేరమని, ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం, తల్లిదండ్రులకు నోటీసులు ఇవ్వడం, అవసరమైతే చట్టాల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా నిడివి లేకుండా వెంటనే పోలీసులకు, తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లోక్య నాయక్, నర్సమ్మ, ఉపాధ్యాయులు నాగరాజ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశము అన్ని మతాలను గౌరవిస్తుంది.


### క్రైస్తవ మత బోధకులు దగ్గర నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.



**కంటోన్మెంట్ ,అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**భారతదేశం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ప్రపంచ శాంతి కోసం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మడ్ ఫోర్ట్ హాకీ గ్రౌండ్లో ఫాదర్ జార్జ్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత ప్రబోధకులు ఫాదర్ బెర్క్ మెన్స్ ఉజ్జీవ మహాసభలు శనివారం ప్రారంభమైనవి ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రబోధకులు ఎమ్మెల్యే గారిని ఆశీర్వదించారు. ఈ నేపథంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశంలో అన్ని మతాలు సమానమే అన్ని మతాలవారు కలిసిమెలిసి జీవిస్తేనే ప్రపంచ వ్యాప్తంగా శాంతి సౌభ్రాతృత్వాలతో వర్ధిల్లుతుందని తెలిపారు . కార్యక్రమంలో పాస్టర్లు జూనియర్స్ అరుణ్ దినకర్ ఆనంద్ సల్మాన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోను సింగ్ పైన కాల్పులు జరిపిన ఇబ్రహీం ను ఎన్ కౌంటర్ చేయాలి

### తుక్కుగూడ బిజెపి నాయకుడు జాపాల సుధాకర్



**మహేశ్వరం, అక్టోబర్ 25,(ప్రజా జ్యోతి)** గో రక్షక్ దళ్ అయిన సోను సింగ్ పైన అకారణంగా కాల్పులు జరిపిన ఇబ్రహీం అనే ఎంఐఎం వీధి గూండాను రియాజ్ తరహాలో ఎన్కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని తుక్కుగూడ మున్సిపల్ బిజెపి నాయకుడు జాపాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మజిలీస్ గుండాలకు భయం అన్న పదం తెలియకుండా గుండా గిరి చేస్తున్నారని అలాంటి రౌడీ వెధవలను యూపీ తరహాలో పట్టుకొని ఎన్కౌంటర్ చేస్తే వారి గుండెల్లో భయం పుడుతుందని మళ్ళీ ఎవడైనా తప్పు చేయాలని అంటే వణుకు పుట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సుధాకర్ కోరారు.ఈ చేతగాని ప్రభుత్వాలు మజిలీస్ గుండాలను పెంచి పోషిస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదమే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. తెలంగాణ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి మన భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అనేక దేశాల నుండి మన దేశానికి వచ్చి పాత బస్తీలో స్థిరపడి దేశ భద్రతకు భంగం కలిగిస్తూ మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అనేకమంది కుట్రలు చేస్తున్నారని తెలంగాణలో అల్లర్లు చేస్తున్నారు. ఒకడేమో పాతబస్తీ చంద్రాయన గుట్టలో ఒక మతపరమైన ప్లెక్సీ పెట్టి దమ్ముంటే దీనిని తీసివేయండి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించే స్థాయికి వచ్చిన ఈ ప్రభుత్వంలో చలనం లేదు. మీ ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కకు పెట్టి ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని ఈ ప్రజలను కాపాడే బాధ్యత మీ ప్రభుత్వాలపైన ఉంది. మీరు ఈ గూండాలకు మద్దతు చేయకుండా ఈ దేశాన్ని ఈ దేశ ప్రజలను భారత దేశ సంస్కృతిని కాపాడాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ఏఐ తరగతులను ఉపయోగించుకోవాలి: మండల విద్యాధికారి యం. గోపాల్




**పరిగి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)** :పరిగి మండలం లోని రంగంపల్లి ,గడిసింగపూర్ పాఠశాల పాఠశాలను మండల విద్యాధికారి యం. గోపాల్ శనివారం సందర్శించడం జరిగింది. ఇందలో భాగంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలకు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని విద్యార్థులకు అర్థం అయ్యే భాషలో బోధించాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన ఆహారాన్ని విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాల గడిసింగాపూర్ ఏఐ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు ఏఐ తరగతులను ఉపయోగించుకోవాలని విద్యార్థులను సూచించారు అలాగే పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఏఐ తరగతులు క్రమం తప్పకుండా విద్యార్థులను బోధన చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.